# ఆ రోజుల్లో....

* ఎ. ఎల్. మూర్తి *

ఒకానొకప్పుడు భాగ్యవంతులను బాగా నిందించేవాణ్ణి. భాగ్యం వుండకూడదనే భావించే వాడిని కూడా. ఈర్ష్య వచ్చేది. రాదు మరి, లక్షలకొలదీ ప్రజలు మలమల ఆకలిబాధకు గురిఐ, చిక్కి, బక్క ప్రేగులతో చస్తూవుంటే, చూస్తూ, సిగరెట్టు పీలుస్తూ, కారుల మీద షైరుపోతూ వుండే వాళ్లు భాగ్యవంతులు. నాకు వళ్లుమండుకు పోయేది. ఏమి చెయ్యగలం. ఇందుకనే ధనవంతులను నిందించుతాను. వేలుపెట్టి చూపెడతాను.

ఆ రోజుల్లో... నాకెన్ని కష్టాలు గలిగేయి; చిన్నప్పుడే తండ్రిపోవటంవల్ల తల్లికంటె నాకెవరు దిక్కు లేదు. క్రమక్రమముగా నా చిన్నతనపు రోజులు జరిగిపోయాయి. నా బ్రతుకు నా నెత్తిన వేసుకునే రోజులు వచ్చాయి.

ఒక కార్ఖానాలో (వర్కుషాప్) హాజరీ బాబు (టైం కీపరు) పనికి కుదిరి అతి కష్టం మీద నెలకి యిరువై రూకలు జీతం ; దానిలోనే కాలం గడపాలి. తండ్రి చనిపోయే టప్పటికి చిన్న భూమి, చిన్న యిల్లువుండేది. నేను పెద్దవాడినౌతూవుండగానే ఆ కాస్త ఆస్తీ అప్పులవాళ్లు చటుక్కున పట్టుకు పోయారు. అంత నా జీతమే జీవనాధారం అయింది.

ఆహార విషయంలో చాల స్వల్పంగా వుండేవాళ్ళం. తల్లి కనుక ఆ రూకలు నూకలుగామార్చి చాలించేది. చాల హాయిగా వుండే వాళ్ళం. సంతోషంగా తల్లి వండే పదార్థాలు భుజించే వాడిని. ఒకొక్కసారి డబ్బు లేక చాల చిక్కులు పడేవాళ్ళం. బట్టలు కొనుక్కోలేక చినిగిన బట్టలే కుట్టుకొనిగాని, అలాగేగాని తొడుక్కొనేవాళ్లం. ఇలాంటి రోజుల్లోకూడ చదువు అంటే చెవి కొరుక్కునే వాడిని. సాయంత్రం లైబ్రరీకి పోయి ఆ గుమాస్తాను ప్రాధేయపడి యింటికి పుస్తకాలు తెచ్చుకొని చదివే వాడిని. ఎప్పుడైనా ఆదివారం పని చేస్తే దానితో కొన్ని పుస్తకాలు స్వయంగా కొనే వాడిని.

కొన్నాళ్ళకు నాపై అధికారులు బోనస్సు పంచిపెట్టారు. అందులో 200 రూపాయలు లభించాయి. దానితో బట్టలు కొనుక్కొన్నాం. కొన్ని సాహిత్యపుస్తకాలు కొన్నాను. కొంత డబ్బుపెట్టి కొన్ని పత్రికలకు సాలు చందాదారులుగా జేరా. పుస్తకాలు విరివిగా రావడం ఆరంభించాయి. గట్టిగా చదివే కొన్ని రోజుల్లో నేను, నా వూహలు పత్రికలద్వారా లోకానికి చాటుదామనిపించింది. వ్రాయడం ప్రారంభించా.

కొద్ది రోజులలో నేను వర్కుషాపుకి మేనేజరుగా అయిపోయాను. ప్రతి వాడు నా మీద ఆదరణ, గౌరవము, ఈర్ష్య చూపించేవారు. నా జీతం కూడ ఎక్కువై, బంగళా, మోటారు వచ్చాయి. తల్లితో సాయంత్ర షైరు పోయే వాడిని. నౌఖర్లు అంతా పని చేసేవారు. కారుమీద పోయి తిరిగి కారుమీద వచ్చేవాడిని.

"ధనం మూలమ్ జగత్" అన్ని సుఖాలు అందుబాటులోకి వచ్చాయి. ప్రతి

వస్తువుల్లోను క్రొత్త రుచి వుంది. కాని నాకు రుచించలేదా రుచి.

పుస్తకాలు వచ్చిపడేవి. వాటిని చదవాలని బుద్ధి లేదు. తీరిక లేదు—

ఈ రోజుల్లో ప్రతి నాటకానికీ, సినీమాకు రిజర్వులో హాజరు. కాని పూర్వపు రోజుల్లో చివరి తరగతిలో తల్లితో కూర్చుని శ్రద్ధగా చూచినట్లు చూడడంలేదు. స్నేహితులతో కేలింతాలు కొడుతూ, సిగరెట్టు పీలిస్తూ, లెమనులు సేవిస్తూ కూర్చోవడం.

ఇంతకీ వ్రాయదలచుకొన్న దేమంటే: ధనం వుంటే అన్ని సౌఖ్యాలు వున్నాయి... గుడిలో దేముని దగ్గర కూడ ధనవంతులకే ప్రాముఖ్యం. యిక్కడ చిన్న గీతం జ్ఞాపకానికి వస్తుంది.

"ధనవంతునికె ధానాలూ ... —
ఘనవంతునికె గారాలు ... —"

కాని వాళ్ళ సౌఖ్యాలలో శాంతి కాని, ఆనందం కాని మచ్చుకైనా వుండదు. పైగా ఆ జీవితం భయానికి, అశాంతికి నివాసం అవుతుంది.

బీదలయొక్క జీవితాలలో ఆనందం, శాంతి, సౌఖ్యం నిండి నిత్యమూ వుత్సాహంగా, ఆరోగ్యంగా వుంటుంది. అదే నిజమైన జీవితం: ఔనంటారా! కాదంటారా! చెప్పండి; మీ అనుభవాలు వుపయోగించి... సెలవు: జైహింద్.





బిటా కేఫిన్

(తలనొప్పి బిళ్ళలు)

అన్ని నొప్పులను, జ్వరములను కుదుర్చును.
తలనొప్పి, పంటినొప్పి, కాళ్లనొప్పి, నిద్రలేకుండుట, కీళ్లనొప్పులు, మలేరియా, స్త్రీల బహిష్టునొప్పులు, అలసట వగైరా అన్నిటికి గ్యారంటీగా పనిచేయును.

వాడుకొనువిధము పొట్లములోనుండును.

పొట్లం 3 బిళ్ళలు 1 అణా.




బిటాలాక్సు

(చాక్‌లెట్ బేది బిళ్ళలు)

సుఖవిరేచనౌషధము

ఇదిచాక్‌లెట్‌బేదిబిళ్లలు, సుఖవిరేచనమును కలిగించి, మలబద్ధమును పోగొట్టి మంచి జీర్ణశక్తి నిచ్చును.

అన్నిచోట్ల దొరకును.

పొట్లం 2 బిళ్ళలు 1 అణా.

స్టాకిస్టులు:— దాదా అండ్ కంపెనీ, పి. టి. మద్రాస్.

తయారుచేయువారు :

BOMBAY TABLET MANUFACTURING Co., Post Box No. 2092, BOMBAY, 2.